
स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत-उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

# అమృతా... నేను

కోలం రాజబాబు



"రాత్రి జరిగింది మర్చిపోతే బెటర్... ఇదిగో కాఫీ! ఆలస్యంగా లేచారు కాబట్టి త్వరగా రెడీ అవ్వండి" అంటూనే న్యూస్ పేపర్‌లో దూరిపోయింది అమృత.

తను అప్పటికే రెడీ అయి వుందన్న విషయం అర్థమయ్యేసరికి నేనెప్పుడు లేచానో తెలిసిందినాకు. తను కూల్‌గా వుండడంతో నాకు గిల్టీగా అనిపించింది. అనవసరమైన రాద్ధాంతం కదూ! మనసులో అనుకుంటూనే అద్దంలో నా ముఖాన్ని చూసుకొన్నాను. కళ్లు ఎరుపెక్కాయి. నిద్ర లేకపోతే ఎరుపెక్కక ఏమవుతాయి? యాభై ఏళ్లు దగ్గరపడుతున్నా సరే నాలో మారని మనస్తత్వం. ఎందుకో తొలిసారిగా ఇబ్బందిగా అనిపించింది నాకు.

"మీరు రెడీయేనా?" అమృత పిలిచేసరికి ఆలోచనల్లోంచి బయటపడ్డాను.

ఆ... ఆ... వచ్చేస్తున్నా...! అంటూనే కారు కీస్ తీసుకొని బయటపడ్డాను. అమృత ఎప్పటిలాగే వచ్చి కారులో కూర్చుంది. యూనివర్శిటీ నుంచి మా ఇంటికి నాలుగు కిలోమీటర్ల దూరం. ఆసమయాన్ని కూడా వృథా చేయకుండా పుస్తకంలో తలదూర్చింది తను. నేను మౌనంగా కారు నడుపుతూ అమృతను పరిశీలనగా చూశాను. ఆమె ప్లెజంట్‌గా కనిపించింది. పెదాల మీద చిరునవ్వు అలాగే వుంది. అది అందరికి సాధ్యం కాదు. సమస్యపట్ల స్పందించడం వేరు. ఘర్షణ వేరు. ఈరెండింట్లో నేను ఎన్నుకున్న దారి ఓ పెద్ద గొడవకు దారితీసింది. మా మధ్య గొడవలు మామూలుగానే జరుగుతూ వుంటాయి. తను సైకాలజీ ప్రొఫెసర్. నేను సోషియాలజీలో రీడర్. వృత్తిలో నాకన్నా తను కొంచెం ఎక్కువ. నా మనసులో ఆ భావన వుందేమో. అప్పుడప్పుడూ మా మధ్య గొడవకు అదే కారణమై వుండొచ్చు.

स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत - उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

కారు యూనివర్శిటీ దగ్గరగా వచ్చేసరికి నా ఆలోచనలకు బ్రేక్ పడ్డాయి.

అమృత కారు దిగుతూ నా వైపు చూసి నవ్వింది. ఎందుకు నవ్విందో అర్థమయ్యేలోపు... ''ఈ రోజు క్యారియర్‌లో మీకు నచ్చినవన్నీ వున్నాయి. మీరు తినండి. నేను లంచ్‌కి రాను. మీకు తెలుసుగా మా డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ రామం రిటైర్‌మెంటని. అక్కడే నా లంచ్. మీరు వెళ్లండి'' అంటూ కారు దిగి వెళ్లిపోయింది.

★★★

''రాత్రి జరిగిందానికి సారీ అమృత ! నీ వ్యక్తిత్వాన్ని తప్పు పట్టాను. నాకెందుకో కోపం ముక్కు మీద వుంటుంది. అనాలోచితంగా మాటలనేస్తాను. ఆ తర్వాత ఆలోచిస్తే నేనెంత ఫూలిష్‌గా మాట్లాడానో అర్థమవుతుంది'' అన్నాను. తప్పు చేసిన వాడిలా తలదించుకొని.

''ఇలా మీరు మాట్లాడింది కొన్ని వందలసార్లు. మనకు పిల్లలున్నారు. పెద్దాళ్లయ్యారు. స్టేట్స్‌కి వెళ్లిపోయారు. వున్నది మనమిద్దరం. మరో నాలుగయిదేళ్లలో రిటైర్ అయిపోతాం. మన మధ్య ఇంకా నువ్వు గొప్పా? నేను గొప్పా అన్న ఆలోచన అవసరమా! అవసరమనుకుంటే మనసులోనే వుంచుకోవాలి. బయటకు పడిపోవడమెందుకు? మీరు ప్రతి చిన్నదానికి అసహనం ప్రదర్శిస్తే నేను సహనంగా ఎలా వుండగలను? అయినా వుంటున్నాను. ఎందుకో తెలుసా? మనం ఒకరికొకరం తప్ప మన మధ్య మూడో వ్యక్తి లేడు కాబట్టి. మీరు అంటుంటారే...నా సహనం కూడా మిమ్మల్ని ఇరిటేట్ చేస్తుందని అదేంటో నాకిప్పటికీ అర్థం కాదు. నేను మౌనంగా వుంటే భరించలేరు. గట్టిగా మాట్లాడితే తట్టుకోలేరు. ఇంత బలహీనమైన వ్యక్తిత్వం మీకెప్పుడొచ్చిందో?'' అమృత మాట్లాడడం ఆపి ఓ క్షణం నా వైపు చూసింది...!

ఆ క్షణం నేనేమీ ఆలోచించే స్థితిలో లేను. అమృత అంత గట్టిగా మాట్లాడింది ఇప్పుడే. ఆమె నిజం మాట్లాడేసరికి నేనేం మాట్లాడాలో అర్థం కాలేదు.

''సరే...! జరిగిందేదో జరిగింది. ఇక్కడితో ఆపేద్దాం'' అన్నాను ముక్తసరిగా

''మైడియర్ విశ్వం...! నిజమెప్పుడూ బాధగానే వుంటుంది. కాస్త చేదుగా కూడా! మీకన్నా వృత్తిలో నేను కాస్త ముందుండే సరికి మీ ఫీలింగ్స్ క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏం చేయమంటారు? నాకన్నా ముందు మీరు లెక్చరర్ అయ్యారు. మీ డిపార్ట్‌మెంట్‌లో అవకాశాలు మీకు రాలేదు. నాకు వచ్చాయి. అలా అని మిమ్మల్ని ఎప్పుడన్నా తక్కువ చేసి చూశానా? ఈ చిన్న తేడా వల్ల మన మధ్య అసహనం... ఆక్రోశం... ఎందుకు? ఇంటలెక్చువల్‌లో వుండే అసూయ కొన్ని సార్లు పెద్ద పెద్ద సమస్యలకు కారణమవుతుంది. నేను మీ భార్యను. నా ప్రోగ్రెస్ మీరు భరించలేకపోతే అది మీకే అవమానం. వూరికే మనశ్శాంతి పోగొట్టుకోవడం, లేని దాన్ని అతిగా వూహించుకోవడం, ప్రతి క్షణం టెన్షన్‌తో...అదే పనిగా మనసు పాడుచేసుకోవడం... ఇవన్నీ మీరు చేస్తున్న పనులు. ఆ ప్రభావం నా మీద వుండదనుకుంటున్నారా?

కొన్ని సార్లు మీ మాటను కాదన్నాను. మీతో వాగ్వివాదంలో నేనే పైచేయిగా వున్నాను. మీరు రోజూ క్లాసులో చెప్పే సబ్జెక్టుకు చాలా సార్లు నేను నోట్స్ రాసిచ్చాను. అంతమాత్రాన మిమ్మల్ని కించపరిచినట్టా? భార్యా భర్తల మధ్య ఆ మాత్రం ఘర్షణ...సర్దుబాటు వుండవా? ఇలా చెప్పుకుంటూ పోతే మనకు నచ్చని విషయాలన్నీ బయటకు వచ్చే స్థాయి. ఈ వయసులో మనం వుండాల్సింది ఇలా కాదు. ఎలా వుంటే బాగుంటుందో మీకూ తెలుసు. అది సరే...! పిల్లలిద్దరూ స్టేట్స్ నుంచి వస్తున్నట్లు మెయిల్ ఇచ్చారు. ఫోన్ కూడా చేశారు. మీరు డిస్టర్బ్‌గా వున్నారని రాత్రి చెప్పలేదు. వాళ్ల ముందు ఇలా వుండకండి మీ మీద గౌరవం తగ్గిపోతుంది. రండి భోంచేద్దాం'' అంటూ లేచింది అమృత.

నేను వున్నచోటే ఆలోచనలో మునిగిపోయాను. నా బలహీనత తనకు తెలిసినంతగా నాకు తెలీకపోవడం...! అమృత మాటలు సూటిగా తాకడంతో నేనేంటో ఆలోచించాను. మనసు బరువెక్కిపోయింది. ''ఇంకా ఏం చేస్తున్నారక్కడ. రండి నాకు ఆకలేస్తోంది...!'' అమృత పిలుపుకు వులిక్కిపడి డైనింగ్ టేబుల్ దగ్గరకు వెళ్లాను. ఏంటో....! అంతా కొత్తగా మొహమాటంగా వుంది నాకు. నా మనసులో వున్నదంతా అమృత గ్రహించడం నాకు ఇబ్బందిగానే వుంది. మౌనంగా నాలుగు ముద్దలు తిని లేచాను. ఆరోజు రాత్రి నాకస్సలు నిద్ర పట్టలేదు. అమృత ప్రశాంతంగా నిద్రపోయింది. మా మధ్య మానసిక స్థిరత్వానికి వున్న తేడా అదే!

★★★

పిల్లలు స్టేట్స్ నుంచి వస్తున్నారని అమృత ఇల్లంతా నీట్‌గా వుంచింది. రకరకాల పిండి వంటలు, స్వీట్స్ తయారు చేసింది. ఇద్దరమే వున్నా పదిమంది వున్నంత సందడి. స్టేట్స్‌కు వెళ్లిన పిల్లలు ఏడాది తర్వాత ఇక్కడికి రావడం వల్ల అమృతలో ఆత్రుత ఎక్కువయింది. నాలోనూ అదే పరిస్థితి. తను బయట పడుతుందంతే! ఆమెకు సహకరిస్తూ నేనూ అందులో ఆనందిస్తున్నాను. ఎప్పుడూ అసహనంగా,అనాలోచితంగా వుండే నేను అమృతతో ఇలా మాటా మాటా కలిపి పనులు చేయడం కొత్తగా అనిపించింది. చాలా ఏళ్ల గడిచిపోయాయి. ఉద్యోగ బాధ్యతల్లో సున్నితమైన భావాలన్నీ నలిగిపోయాయి. పొడి పొడి మాటలు, లేక సూటిపోటి మాటలు తప్ప మనసును కదిలించే మాటలు లేవు. జీవితాన్ని ఇలా చూస్తుంటే తొలకరి వానలో తడిసినట్లుంది నాకు. ఎప్పటికో అర్ధరాత్రికి పనులన్నీ పూర్తయ్యాక అమృత నిద్రపోయింది. నాకళ్లు మాత్రం నిద్రరాక కాస్త బాధను అనుభవించాయి. ఆ బాధ గుండె లోతుల్లో ఎక్కడెక్కడో తడిమేసరికి నాకు నిద్రలేని రాత్రయింది.

★★★

ఇల్లంతా కోలాహలంగా వుంది. అమృత యూనివర్శిటీకి సెలవు పెట్టేసింది. నన్నూ పెట్టమంది. కానీ అడ్జెస్ట్ చేసుకుంటానని చెప్పాను. కూతురు దివ్య, కొడుకు రమేష్ స్టేట్స్‌కు వెళ్లాలన్న కలలు నెరవేర్చడానికి, వాళ్లను మేధావులుగా తీర్చిదిద్దటానికి పడిన కష్టం నాకిప్పటికీ గుర్తుంది. వాళ్లు స్టేట్స్‌కు ఫ్లైట్ ఎక్కిన రోజు నాకు బాగా జ్ఞాపకం. అమృత కళ్లల్లో తీయటి పులకింత. నా



కళ్లలో ఓ సన్నటి నీటిపొర. వాళ్లిద్దరూ అమృతను వాటేసుకుని ఏడిస్తే అప్పుడు నాకూ ఏడుపొచ్చింది. కానీ... నా దగ్గరకొచ్చి ఒక్కమాటన్నా అన్నారా? లేదే? వెళ్లొస్తాం నాన్న అంటే వాళ్ల సొమ్మేం పోతుంది. వాళ్లను పెంచింది అమృత ఒక్కర్తేనా? నా ప్రమేయం... నా బాధ్యత లేవా? వాళ్ల కోసం ఎంతో కష్టపడ్డాను. వాళ్ల సంతోషాన్ని నేను షేర్ చేసుకోలేకపోవచ్చు. నా స్వభావమే అంత. దాన్ని ఎలా మార్చుకోను. బహిరంగ పరిస్తేనే ప్రేమాభిమానాలు వున్నట్టా? వాళ్లొచ్చి చాలా సేపయ్యింది. అమృత చుట్టూ తిరుగుతున్నారే తప్ప నేనున్నానన్న ఆలోచనే వాళ్లకులేదు. వాళ్ల సక్సెస్‌ను అమృత షేర్ చేసుకుంటుంటే నేనే ప్రేక్షకుడిలా...పరాయివాడిలా కూర్చోవడం! ఓ తండ్రిగా సిగ్గుగా అనిపించింది. వాళ్ల సక్సెస్ వెనుక అమృత మాత్రమే వుందన్న వాళ్ల ఫీలింగ్స్‌ను డిస్టర్బ్ చేయడం నాకు ఇష్టం లేదు. అది నా ఇల్లే. వాళ్లు నా పిల్లలే. ఎందుకో అక్కడ వుండలేకపోయాను. భౌతికమైన ప్రవర్తన మనసుకెప్పుడూ దగ్గరగా వుండదన్న నిజం తొలిసారిగా తెలిసింది నాకు.

"మీరు మాట్లాడుకోండి. నేనలా యూనివర్శిటీకి వెళ్లొస్తాను" అంటూ అక్కడ నుంచి లేచాను.


ఆరోజు మూడీగా వుండడంతో క్లాస్ తీసుకోలేకపోయాను. లైబ్రరీకి వెళ్లి ఏదో రిఫరెన్సు బుక్స్ తిరగేసి నోట్స్ రాసుకుంటూ సమయాన్ని గడిపేశాను. ఇంటికి వెళ్లాలన్పించలేదు. లైబ్రరీ మూసేవరకూ అక్కడే గడిపి ఇంటికి వెళ్లాను. నేను వెళ్లేసరికి ఇంట్లో పనమ్మాయి తప్ప ఎవ్వరూ లేరు. నేను అడగకుండానే...అమ్మగారు, పిల్లలు సినిమాకు వెళ్లారయ్యా...మీరొస్తే భోజనం చేసేయమన్నారు. అంటూ చెప్పి తన పనిలో పడిపోయిందామె. నా అవసరం ఎంత ప్రశ్నార్థకమో అర్థమయింది నాకు. మనసు కాస్త బరువెక్కింది. నాలుగు మెతుకులు తిని న్యూస్ పేపర్ చేతిలోకి తీసుకున్నాను. రాత్రి పదింటికి ఇంటికొచ్చారు వాళ్లు. అమృత అడిగింది...మీరు తిన్నారా! అని. నా సమాధానం కోసం ఎదురు చూడకుండానే మేం హోటల్‌లో తినేశాం అంది. అమృత మాటైనా అడిగింది. పిల్లలు మాత్రం వాళ్ల పనిలో వాళ్లు. తండ్రిగా వున్న వాడికి ఇలాంటి మూమెంట్స్ అన్నీ బాధ కలిగిస్తాయి. నా బాధ అది కాదు. నేనెందుకు వీళ్లకు శత్రువునయ్యానా? అని ఆలోచిస్తుంటే...అమృత వచ్చింది. బాగా తిరిగాం...నిద్రొస్తోంది అంటూనే కళ్లు మూసుకుంది.

★★★

మూడు వారాలు గడిచిపోయాయి. మధ్యలో ఎప్పుడన్నా చిన్న పలకరింపు తప్ప ప్రత్యేకంగా నాతో సంభాషించిన రోజు లేదు. నేనూ ప్రయత్నించాను. ఏవో పొడిపొడి మాటలు మనసుకు చేరని సంభాషణలు. అమృత... నా దగ్గర కూర్చుంటూ..."మరో రెండు రోజుల్లో పిల్లలు వెళ్లిపోతున్నారు. మీరు కాస్త మామూలుగా వుండండి. పట్టింపులొద్దు. మీరు వాళ్లకన్నా తెలివైనవారు. వాళ్లు తెలీక మిమ్మల్ని హర్ట్ చేసినా మీరు అవేం పట్టించుకోవద్దు?" అంది. ఏమనాలో తెలీక సరేనన్నట్టు తలూపాను. రెండు రోజులు ఇట్టే గడిచిపోయాయి. నేను నా గదిలో మరునాడు చెప్పాల్సిన లెసన్ నోట్స్ తయారు చేసుకుంటుంటే పక్క గదిలో నుంచి సన్నగా మాటలు వినిపిస్తున్నాయి. "అమ్మా... ఈ మనిషిని ఎలా భరిస్తున్నావ్. మాతో పాటు నువ్వు స్టేట్స్‌కి వచ్చేయ్... ఓ ఏడాది పాటు ఈయన్ని వదిలేస్తే బుద్ధొస్తుంది. వయసు పెరిగింది కానీ మూర్ఖత్వం మాత్రం పోలేదు..!" అన్నారు పిల్లలిద్దరూ. "గట్టిగా మాట్లాడకండి. ఆయన వింటే బాగుండదు" అంది అమృత వాళ్లను వారిస్తూ.

"ఛ ఛ ! ఏం మనిషో ! మేం ఏడాది తర్వాత వస్తే మాతో ప్రేమగా వున్నారా? ఏదో బలవంతంగా నాలుగు ముక్కలు మాట్లాడారే తప్ప మా ఆలోచనలు, మా సరదాలు పంచుకున్నారా! మా ప్రోగ్రెస్‌ను గమనించారా! ఎంతసేపూ ఆయన లోకం యూనివర్శిటీ అయితే ఎలా! ఎందుకమ్మా ఆయనతో..వచ్చేయొచ్చుగా!" అంది కూతురు ముక్తాయింపుగా.

"ఆయన గురించి మీరెక్కువ మాట్లాడుతున్నారు. నేను రావాలనుకున్నప్పుడు వస్తాను. ఆయన వ్యక్తిత్వం పట్ల మీకు గౌరవం లేకపోయినా ఆయన పెద్దరికాన్ని గౌరవించండి. సరే! ఫ్లైట్‌కు


## చికున్ గున్యా, డెంగ్యూ, లేదా?......

డెంగ్యూ, చికున్ గున్యా మరియు వైరల్ ఫీవర్ విస్తృతంగా వ్యాపిస్తాయి. వీటి రోగ లక్షణాలు దాదాపు ఒక్కటే అయినప్పటికీ డెంగ్యూ, చికున్ గున్యా ప్రమాదకరం. విశ్వసనీయమైన ప్రయోగశాలలో మీ అంత మీరు పరీక్ష చేయించుకుంటే మంచిది.

మణిపాల్ ఎక్యునోవా లిమిటెడ్‌లో ఖచ్చితమైన రీతిలో రోగనిర్ధారణ చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరీక్ష పద్ధతులతో అన్ని హంగులు కలవు. దేన్ని కూడా విధిరాతకు వదిలేయకండి.

త్వరపడండి ! జీవితం అమూల్యం !!

Manipal ACUNOVA
DISCOVERY • DEVELOPMENT • THERAPEUTICS
Clinical Reference Laboratory
Mobius Towers, SJRI Park, EPIP, White Field, Bangalore - 560 066. Tel. 080-66915700, Fax: 080-66915719
www.acunovalife.com

Help Line:
Contact : Naga Gopala Rao Ch.V.
9392353999

HYDERABAD, SECUNDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KURNOOL:
Contact:
Mr V.Vijaya Shankar, 9347033520
Mr. Vijaybabu, 9394243444

VIJAYAWADA, ELURU, RAJAHMUNDRY, KAKINADA, BHIMAVARAM
Contact:
Mr Chakravarthy
9346774146

GUNTUR, TENALI, ONGOLE, NELLORE, TIRUPATHI, SATTENPALLY
Contact:
Mr. Buchi Babu
9395555542

VIZAG, VIZIANAGARAM SRIKAKULAM, PALASA, ANAKAPALLI
Contact:
Mr. Satish Kumar
9347389843

स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत - उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

టైం అవుతోంది. పదండి'' అంటూ బయటకు నడిచింది. నేనూ బయటకొచ్చాను.

''ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లొస్తాను. యూనివర్సిటీలో మీరు ఎక్కువ క్లాసెస్ తీసుకోవాలన్నారుగా! ప్రిపేరవ్వండి. వచ్చేస్తాను'' అంటూ కారెక్కింది అమృత. పిల్లలు మాత్రం బలవంతంగా చేయి వూపారు. అందులో ఏ భావమూ వ్యక్తం కాలేదు. ఆ క్షణంలో నా కళ్ల వెనుక ఉవ్వెత్తున లేచి ఆగిపోయిన భావాలు మాత్రం ఎప్పటికీ వాళ్లకు అర్థం కావు.

★★★

మర్నాడు వుదయాన్నే ఇద్దరం కలిసి యూనివర్శిటీకి వెళ్లాము. త్వరలో ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతాయి. కాబట్టి ఇద్దరికీ కాస్త పనెక్కువ. కారులో నేను అమృతను గమనిస్తూనే వున్నాను. ఆమె ఫీలింగ్స్‌లో ఏమార్పులేదు. ఏదో పుస్తకం తిరగేస్తూ కూర్చుంది. నాకెందుకో అమృతతో ఎక్కువగా మాట్లాడాలనిపించింది. నాలో మారిన భావాలన్నీ ఆమెతో పంచుకోవాలనిపించింది. నా హృదయంలో సన్నగా రగిలిన సంఘర్షణ ఆమెకు చెప్పాలనిపించింది. ఆమెకు దగ్గరగా...హృదయానికి మరింత చేరువగా వుండాలనిపించింది. అమృత ఆలోచనల్ని ఆ క్షణంలో డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక మౌనంగా వుండిపోయాను. పగలంతా నాకు భారంగా గడిచిపోయింది.

రాత్రి పదకొండయ్యింది. పనులన్నీ ముగించుకొని వచ్చింది అమృత. బాగా అలసిపోయినట్టున్న ఆమె ముఖాన్ని నా చేతుల్లోకి తీసుకోవాలనిపించింది. ఎందుకో ఆ పని చేయలేకపోయాను. ఇంకా ఏదో అస్పష్టత నాలో. నా ఆలోచనలన్నీ నిజాయితీగా వున్నట్టేగా! ఆ ఒక్క భావం నా మనసును చుట్టి నలిపేసింది.

అమృత ఏమనుకుంటోంది? నా మీద జాలిపడుతోందా? నా వ్యక్తిత్వాన్ని ఇంకా అసహ్యించుకుంటోందా? ఏమో...మాట్లాడితేసరి! ఆమె ఎలా రియాక్టయినా భరించవచ్చు. అలా మౌనాన్ని భరించడం కష్టం. నా ఫీలింగ్స్ గమనించిందేమో..'

'నిద్ర రావడం లేదా?'' అంది నా వైపు తిరిగి. ఆ క్షణంలో కాస్త కంగారు నాలో. ''అదేం లేదు'' అన్నాను.

''నిజం దాస్తారెందుకు? నిద్రపోవడానికి మీరు అవస్థపడుతున్నారు. ఏదన్నా మాట్లాడాలనుకుంటున్నారా?'' అంది నా కళ్లలోకి చూస్తూ...!

ఆక్షణాలను వదులుకోవాలన్పించలేదు నాకు. వెంటనే ''ఊ'' అన్నాను తలూపుతూ!

అమృత నా వైపు కళ్లార్పకుండా చూస్తోంది. పిల్లలు నన్ను అసహ్యించుకుంటున్నారా? అన్నాను. ఆమె చూపుల్నితిప్పించుకొంటూ. ఆమె కాస్త ఇబ్బందిగా కదలింది.

''అదే...పిల్లలు నీతో మాట్లాడింది నేను విన్నాను. నేనేమీ కానా వాళ్లకు! నా గుండెలో బాధ తన్నుకొచ్చింది. నా స్వభావం మారనంత మాత్రాన నా మనసు అలాగే వుంటుందా? నన్ను ఇక్కడ వదిలేసి నిన్ను రమ్మంటున్నారు. అందుకు బాధ లేదు. కానీ... నువ్వు లేకుండా నేనొక్కరోజు కూడా వుండలేను. అమృతా... నేను సడెన్‌గా మారిపోలేను. నాకు కొంత సమయం కావాలి. వాళ్లు అర్థం చేసుకోకపోయినా నాకిబ్బంది లేదు. నువ్వు నా మాటలను నమ్మాలి. ప్లీజ్...'' అన్నాను.

''ఎలా నమ్మమంటారు? ఇప్పటికీ మీరు స్వార్థంతోనే ఆలోచిస్తున్నారు. పిల్లలు వాళ్లకు నచ్చింది మాట్లాడతారు. మీరు నా గురించి ఆలోచిస్తున్నదేంటి? వాళ్లు నన్ను రమ్మనగానే మిమ్మల్ని వదిలేసి వెళ్లిపోతానా? అదేనా నాగురించి మీరు ఆలోచిస్తోంది? నన్ను మీరు అర్థం చేసుకోలేదు. మీ మనసులో వున్నదేదో నాకే తెలీదు. పిల్లలెలా తెలుసుకుంటారు. ప్రేమ ఆప్యాయతలు అప్పుడప్పుడు బయటకు వస్తేనే మీరెలాంటి వారో తెలుస్తుంది. మీరు మీ వ్యక్తిత్వాన్ని గెలిచాననుకుంటున్నారు. నేను జీవితంలో ఓడిపోయారనుకుంటున్నాను. మీరు మారలేదు. మారుతున్నట్లు చెప్పాలనుకుంటున్నారు అంతే'' అంటూనే తన ముఖాన్ని తిప్పుకుంది అమృత.

నేను ఆతృతగా తన ముఖాన్ని నా వైపు తిప్పుకున్నాను. ఆమెకళ్లలో సన్నటి నీటి పొర. నేను చలించిపోయాను. ఆ క్షణంలో నాకన్పిస్తోంది ఒక్కటే... నా గుండెలు భళ్లున పగిలిపోయినట్లు.. నా అహాన్ని ఎవరో చాచిపెట్టి కొట్టినట్లు! ఆ క్షణంలో మండుతున్న నా కళ్లను మూసే ప్రయత్నం చేయలేదు. అమృత ముఖాన్ని నా కళ్లలో బంధించాలని చూశానంతే!!

